పత్రికాప్రకటన                                    కాకినాడ, డిశంబర్ 3, 2018.

విభిన్న ప్రతిభావంతులలో ఉన్న ప్రతిభను వెలికితీసి వారిలోని నైపుణ్యాన్ని మెరుగుపెడితే సకలాంగులకు ధీటుగా అన్ని విషయాలలో రాణిస్తారని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు.

సోమవారంనాడు స్థానిక జెఎన్‌టియు అలుమ్ని ఆడిటోరియంలో విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలలో కలక్టర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంను ఐక్యరాజ్య సమితిలో చర్చించి డిసెంబరు 3న జరపాలని నిర్ణయించారు. యావత్ ప్రపంచంలో 2010 నుండి విభిన్న ప్రతిభావంతులకు క్రీడాపోటీలు నిర్వహించి విజేతలైన వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల విద్యార్ధులకు పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్పులు అందజేసి విద్యను ప్రోత్సహిస్తోందన్నారు. ఆర్ధిక ంగా వెనుకబడిన వారికి 50 శాతం సబ్సిడీతో లక్ష రూపాయలు లోన్, లక్ష రూపాయలు సబ్సిడీ అందజేస్తుందన్నారు. వికలాంగులను సకలాంగులు వివాహం చేసుకుంటే ప్రభుత్వం లక్ష రూపాయలు ప్రోత్సహకం అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విభిన్న ప్రతిభావంతులైన విద్యార్ధినీ విద్యార్ధులకు కలక్టర్ , యంఎల్ఏ బహుమతులు, సర్టిఫికేట్‌లు అందజేశారు. అలాగే మూడు లక్షల 64 వేలు విలువజేసే  వినికిడి యంత్రాలను 56 మందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిటీ ఎంఎల్ఏ వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులైన విద్యార్ధులకు వారం రోజుల పాటు ఆటలపోటీలు నిర్వహించి, వారిలో దాగిఉన్న ప్రతిభను బయటకు తీసి, జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్ధులకు బహుమతులు అందజేయడం గొప్ప విషయమన్నారు. జిల్లాలో వివిధపాఠశాలల్లో 1500 మంది విభిన్న ప్రతిభావంతులైన విద్యార్ధులు చదువుచున్నారని , ప్రతీ పాఠశాలలోని విద్యార్ధులకు ఉపాధ్యాయులు విద్యాబోధనతో పాటు ఆటపాటలు నేర్పించి, వారికి నైపుణ్యాలలో శిక్షణ ఇస్తున్నారన్నారు. ఉపాధ్యాయులలో ఉన్న ఆలోచనా విధానంతో శిక్షణ ఇస్తున్నారని, పాట, డాన్స్, స్టేప్స్‌వేసి సినిమా వారి కంటే బాగా డ్యాన్స్ చేసి వీరే గొప్ప వారని నిరూపిస్తున్నారన్నారు. వికలాంగ పాఠశాలల్లో మంచి తర్ఫీదునిస్తున్నారని మాటలు రాని వారికి మాట, నడకకు ఫిజియోధెరపీ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారని యంఎల్ఏ తెలిపారు. ప్రభుత్వం తరుపున పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయల కల్పనకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సహకారం అందిస్తామన్నారు. ఇళ్ళు, పింఛన్లు, ఉద్యోగాలలో రిజర్వేషన్స్ తదితర విషయాల మీద చెప్పారని వాటిని సియం దృష్టికి తీసుకువెళతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులైన విద్యార్ధినీ విద్యార్ధులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

ఈ కార్యక్రమంలో జేసి-2 సిహెచ్.సత్తిబాబు, విభిన్న ప్రతిబావంతుల శాఖ ఎడి కెవివి సత్యన్నారాయణ, ఎస్ఎస్ఏ పిఓ శేషగిరి, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కాళా సత్తిబాబు, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లయిండ్ కోఆర్డినేటర్ డిసిహెచ్ సుబ్బారావు, అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యాలరావు, ఆశ్రయ జిల్లా వికలాంగుల సమాఖ్య అధ్యక్షులు ఎన్.సురేష్ కుమార్, వివిధ పాఠశాలల విభిన్న ప్రతిభావంతులైన విద్యార్ధినీ విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )